ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
ఆదివారం 26, మార్చి 2023 | 8 పేజీలు



## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తాం



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31

సహర్
ఉ॥ 04 : 51



# పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



2 లో..

- గత ప్రభుత్వ హయాంలో అన్ని కష్టాలే
- అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ఎజెండా
- పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- సోన్ మండలంలో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- వేలాదిగా హాజరైన గులాబీ శ్రేణులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : అన్నివర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోన్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంత పరిస్థితులు ఎలా ఉండేనో ప్రజలకు తెలుసని, కరెంటు ఎప్పుడు పోతదో, ఎప్పుడు వస్తదో తెలిసేది కాదన్నారు. పంటలు ఎండిపోయిన పరిస్థితులు కూడా ఉండేవన్నారు.

# ఫీజుల మోత



వివరాలు 2 లో..

- ఫేయిల్ అయిన పాత అభ్యర్థుల నుంచి అధిక ఫీజు వసూలు
- వెంటనే పెంచిన రుసుములు తగ్గించాలి : అభ్యర్థులు

ఖానాపూర్, ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీలో వివిధ కోర్సులకు సంబంధించిన నిర్దిష్ట పేపర్లు, ప్రాజెక్టు వర్కు, వైవా-వోస్, సెమినార్లు మొదలైన వాటిలో పాస్ కాలేకపోయిన చాలా మంది విద్యార్థులు తమ బ్యాక్‌లాగ్‌లను సడలింపుగా క్లియర్ చేయడానికి ఒకసారి అనుమతి ఇవ్వాలని అభ్యర్థించడంతో ఇటీవల యూనివర్సిటి అనుమతిని ఇచ్చింది.

# సిపిఆర్ చేయడం ద్వారా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలను కాపాడవచ్చు



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

వివరాలు 2 లో..

# పెద్దపులి అదృశ్యం కేసును చేదించిన అటవీ అధికారులు

... కళేబరం, పెద్దపులి గోర్లు స్వాధీనం
... వివరాలు వెల్లడించిన జిల్లా అటవీ అధికారి శివాసిస్ సింగ్



ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో : 2018-19 సవత్సరంలో బెల్లంపల్లి మండలం రంగపేట అటవీ శివారులో అదృశ్యం అయిన పెద్దపులి మిస్టరిని అటవీ అధి కారులు చేదించారు.

2 లో..

# గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం అభినందనీయం



2 లో..

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

# మహిళా సంఘాల బలోపేతానికి పూర్తిస్తాయి చర్యలు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి: జిల్లాలో మహిళా సంఘాల బలోపేతానికి సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తిస్తాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

2 లో..

# మహిళా సంఘాల బలోపేతానికి పూర్తిస్థాయి చర్యలు

**మొదటిపేజీ తరువాయి :** శనివారం జిల్లా జిల్లా కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామీన పేదరిక నిర్మూళన సంస్థ, జిల్లా సమైక్య సంయుక్త ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన నాన్ ఓన్ బ్యాగుల తయారీ యంత్రం, 2 లక్షల రూపాయాలతో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పిండి గిర్ని యంత్రాలను జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీటిసి నాగేశ్వర్‌రాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచడంలో భాగంగా మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సినిమా థియేటర్ విజయవంతంగా నడుస్తుందని, దీనిలో మహిళా సంఘాల కృషి ఎంతో ఉందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు తమ సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి అవుతున్న బ్యాగులు మార్కెటింగ్ చేయడం ద్వారా అభివృద్ధి చెందాలని, మహిళా సంఘాలు ఎలాంటి బేధాబిప్రాయం లేకుండా కలిసి కట్టుగా ముందుకు సాగాలని, ఉత్పత్తి అయిన బ్యాగులు ప్రతి షాపులకు అందించి మార్కెటింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వడ్డీ లేని రుణాలు లో భాగంగా 3 కోట్ల 65 లక్షల రూపాయల చెక్కును జిల్లా సమైక్యకు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సినిమాహాలు, షాపులు, బ్యాగులు తయారు చేసే యంత్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాల పంపిణి చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాలకు భవనాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం శ్రీనిధి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సురేందర్, ఏపీడీ శ్రీనివాస్ రెడ్డి, ఎల్‌డిఎం హను మంతరావు, జిల్లాలోని ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సమైక్య, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# ఫీజుల మోత

**మొదటిపేజీ తరువాయి :** కానీ వాటికి సంబంధించి అన్నిరకాల పరీక్ష ఫీజులను ప్రాసెస్ ఫీజులు వర్సిటి యాజమాన్యం పెంచడంతో పేద కుటుంబ విద్యార్థులకు పెనుభారంగా మారిందని విద్యార్థులు అంటున్నారు. డిగ్రీ, పీజీ అభ్యర్థులకు 3000 రూపాయల ప్రాసెస్ రుసుంతో పాటు ఫేయిల్ అయిన ప్రతీ ఒక్క పేపర్‌కి 4000 రూపాయల పరీక్ష రుసుం వసూలు చేయడం బాధాకరం అని అభ్యర్థులు



వాపోతున్నారు. పేద విద్యార్థులు అంతటి రుసుము చెల్లించకలేక పోతున్నారని, వాటిని వెంటనే తగ్గించాలని అభ్యర్థులు కోరుతున్నారు. లేనిపక్షంలో అభ్యర్థులంద విద్యార్థుల సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి నిరసనలు, ఉద్యమం చేస్తామని అన్నారు.

**అధిక రుసుములు వసూలు చేస్తే ఊరుకోం – మడిగెల అనీల్, యువజన కాంగ్రెస్ మడల అధ్యక్షులు**

పేద విద్యార్థులు చదువుకోవడం నేటి ప్రభుత్వంలో ఒక భారంగా మారింది. యూనివర్సిటిలు, ప్రభుత్వాలు కుమ్మక్కై పేద కుటుంబాల నడ్డీ విరుస్తున్నాయి. ఫేయిల్ అయిన డిగ్రీ, పీజీ అభ్యర్థులకు భారం కాకుండా ఉచితంగా పరీక్షలు నిర్వహించాలి. కానీ అధిక రుసుములు వసూలు చేస్తే మరో ఉద్యమం తప్పదని యూనివర్సిటికి హెచ్చరిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని పేద కుటుంబ అభ్యర్థులను ఆదుకోవాలి.

**మా బాధను ప్రభుత్వం గుర్తించాలి – మహేష్, అభ్యర్థి**

నేను గతంలో రాసిన డిగ్రీ పరీక్షల్లో నాలుగు సబ్జెక్టులలో ఫేయిల్ అయ్యాను. ఇప్పుడు యూనివర్సిటి చెప్పిన ప్రకారం కట్టాలంటే సుమారు ఇరవైవేల రూపాయలు రుసుములు కట్టాలి. నాకు పరీక్షలు రాయాలని ఉన్నప్పటికీ అంతటి రుసుములు కట్టేంత ఆరథిక స్థితిలో లేను. నాలాంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. మా లాంటి వాళ్లను దృష్టిలో ఉంచకుని రుసుములు తగ్గించండి.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తాం

## - విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్, ప్రభాతవార్త :

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంట్లకండ్ల దామోదర్‌రెడ్డి తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన మదాసు బలరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం ఏర్పడిన తర్వాత ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలవడం జరిగిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఆరోగ్యపరమైన ట్రస్టు ఏర్పాటు చేస్తామనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 286 వేల మంది పెన్షనర్లు కలిగి ఉన్న అతిపెద్ద సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ట్రస్టులో సభ్యత్వం కల్పించాలన్నారు. ప్రతినెలా ఒకటి రెండు తారీఖుల్లో పెన్షన్లు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చందులాల్, శ్రీవాత్సవ ప్రచార కార్యదర్శి ప్రహ్లాదరావు, ఆయా జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# జిల్లాలో 21 గ్రామపంచాయతీలకు జాతీయ స్థాయి అవార్డులు రావడం అభినందనీయం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జాతీయ పంచాయతీ అవార్డు కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుండి 21 గ్రామపంచాయతాలు అవార్డులు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పటేల్ గార్డెన్లో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమంలో 9 విభాగాలలో ఉత్తమ ప్రగతి సాధించిన గ్రామపంచాయతీలకు మొదటి, రెండవ, మూడవ ప్రాధాన్యత క్రమము అనుసరించి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమంలో భాగంగా 9విభాగాల్లో ఉత్తమ ప్రగతి సాధించి జిల్లా నుండి ఎంపికైనా 21 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం అభినందనీయమని,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామాణభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు, జిల్లా పరిషత్ వౌస్ చైర్మన్ కె.సత్యనారాయణ, మంచిర్యాల, బెల్లంపల్లి డివిజినల్ పంచాయతీ అధికారులు ట. ప్రభాకర్ రావు, ఎ.ఫణింద్రరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిపిఆర్ చేయడం ద్వారా గుండెపోటు గురైన వారి ప్రాణాలను కాపాడవచ్చు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



సిపిఆర్(కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేయడం ద్వారా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలను 50శాతం వరకు కాపాడే అవకాశం ఉంటుందని ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లిలో గల పద్మావతి గార్డెన్స్లో రెవెన్యూ ఉద్యోగులకు సిపిఆర్‌పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్‌డిఓలు వేణు, శ్యామలాదేవితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంవత్సరానికి దాదాపు 5వేల 500మంది గుండెపోటు కారణంగా మరణిస్తున్నారని, కొవిడ్ తరువాత గుండెపోటు మరణాల అధికమయ్యాయని, ఈ క్రమంలో ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సిపిఆర్ ప్రక్రియ తెలిసి ఉండాలనే ఉద్దేశ్యంతో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ శాఖల అధికారులు, ఉద్యోగులతో పాటు ప్రతి ఒక్కరు సిపిఆర్ చేయడం తెలుసుకోవాలని గుండెపోటుకు గురైన వ్యక్తికి సిపిఆర్ అమలు చేయడం ద్వారా 50శాతం వరకు ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. సిపిఆర్ ప్రక్రియలో అమలు చేయవలసిన పాయింట్లపై శిక్షణ అందించడం జరుగుతుందని సిపిఆర్ చేయడం తెలసినట్లయితే మనం ఉన్న ప్రాంతంలో ఎవరైనా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై కింద పడిపోతే వారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటి-హైదరాబాద్ శిక్షకులు రమణ, సిపిఆర్ అమలుపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర రెడ్డి, మండల పిరషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల సిబ్బంది, ఐకెపి సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి :** పంటలు ఎండిపోయిన పరిస్థితులు కూడా ఉండేవన్నారు. కానీ సీఎం కేసీఆర్ సారథ్యంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిదేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని, స్వరాష్ట్ర ఫలాలు కళ్లముందు కనబడుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉందని, పల్లె, పట్నం, తండాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని, సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగు నిండాయన్నారు. రైతులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నిరుద్యోగులు, ఇలా అందరి బతుకులు బాగుపడ్డాయని పేర్కొన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ సర్కారు వైపు తెలంగాణ రాష్ట్రం వైపు దేశమంతా చూస్తుందని, పొరుగు రాష్ట్రాల్లో ఇలాంటి అభివృద్ధి, సంక్షేమం మన పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా కూడా లేదని, అందుకే కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ మా రాష్ట్రంలో పోటీచేస్తే బాగుండేదని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మాక్కూడా వస్తే బాగుంటుంబదని ఆయా రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమం, పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలు, ప్రతీ గడప గడపకు అందుతున్నాయన్నారు. వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి టీఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపులి అదృశ్యం కేసును చేదించిన అటవీ అధికారులు

**మొదటిపేజీ తరువాయి :** విద్యుత్‌షాక్‌తో పెద్దపులిని హతం చేసి పూడ్చి పెట్టిన ముగ్గురు నిందితులను పట్టుకొని పెద్దపులి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన జిల్లా అటవీ అధికారి శివాసిస్ సింగ్ వివరాలు వెల్లడించార. డీఎఫ్ఓ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపులి శరీర భాగాలు వ్యాపార నిమిత్తం రవాణా జరుగుతుందనే విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ సిబ్బంది బెల్లంపల్లి అంతటా శనివారం నాకాబందీ, సోదాలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో బెల్లంపల్లి మండలం రంగంపేట గ్రామానికి చెందిన బాలచందర్, ప్రభాకర్, లక్ష్మయ్యలు అనుమాన స్పందంగా ఉండటంతో వారిని సోదాలు చేయగా పులి గోరుతో పట్టుబడ్డారు. రంగాపేట్ గ్రామానికి చెందిన ముగ్గురును మంచిర్యాల అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.



టాస్క్‌ఫోర్స్ ఫారెస్టు రేంజ్ అధికారులు తదుపతి విచారణ తర్వాత రంగపేట్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ బెల్లంపల్లి సుభాస్, ఎఫ్ఆర్ఓ కుప్పేపల్లి గోవింద్ సద్దార్, ఎఫ్ఎస్ఓ రెబ్బెన రాజేష్, ఎఫ్‌బిఓ యుగందర్, ఎఫ్‌బిఓ అనిల్ ఇతర సిబ్బంది కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దర్యాప్తు బృందం గ్రామంలో పులి కళేబరాల అవశేషాలను గుర్తించి స్వాధీనం చేసుకుందని ఆయన తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని, చర్యకు ఉపయోగించిన సాధనాలు, పులి అవశేషాలు, గోరును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్‌డిచ్ వినయ్‌కుమార్ సాహు, బెల్లంపల్లి రేంజి అధికారి ఎం.సుభాష్, టాస్క్‌ఫోర్స్ ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్**



లోకేశ్వరం, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈనెల 27న లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్ అన్నారు. లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్, అర్లి,గొడిసెరా, గ్రామాలలో శనివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంపై పార్టీ శ్రేణులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పంచగుడి, వాస్తాపూర్, జోహర్‌పూర్, అర్లి,గొడిసెర, గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేటట్లు ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలిత భోజన్న, సర్పంచ్‌లు భోజవ్వ గంగాధర్, సౌజన్య కపిల్, ఎంపిటిసిలు దత్తురాం పటేల్, సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిరుమని దిగంబర్, పిఎసిఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిపార్కు వద్ద నిరుద్యోగ ధర్నాలో నిర్మల్ బీజేపీ నాయకులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని ఇంధిపార్కు వద్ద నిరుద్యోగ మహాధర్నా కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు హైదరాబాద్‌తరలివెళ్లారు. ఇందులో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటిసి జానకీ బాయ్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, పడాల రాజశేఖర్, హరినాయక్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ కుమ్మరి వెంకటేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుముల శ్రావణ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిలేష్ జాదవ్ నాయక్, అఖిల్‌రెడ్డి, అంజుకుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు కరిపె విలాస్, లింగారెడ్డి, సైలేశ్వర్‌రెడ్డి, డాక్టర్ నరేష్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం కోసమే ఆర్టీసీ బస్సులు

**- డిపో మేనేజర్ సాయన్న**

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పీచరలోఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సాయన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి రోజుకు 8 ట్రిప్పులు నడుపుతున్నామని, కానీ ఆశించినంత ఆదాయం రావడం లేదన్నారు. ఈ రూట్‌లో ఆటోలు చాలా తిరుగుతున్నాయని, ఆటోలను రానివ్వవద్దని మేము అనడం లేదని, ఇవి మన బస్సుల ముందర ఆటోలు పెట్టకుండా ఆపాలని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి లత భూమేష్, బుర్రి భూమన్న, బుర్రి మల్లయ్య, విడిసి సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది ఎల్.నర్సయ్య, టివి రమణ పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్ సమక్షంలో మైనార్టీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన రుణాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొత్తం 16 యూనిట్లకు 308 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుదారుల సమక్షంలో ఏడు యూనిట్లకు లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇటీవలే నాలుగు యూనిట్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. మిగతా నాలుగు యూనిట్లకు బ్యాంకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. మొత్తం ఏడు యూనిట్లకు ఎంపికకఉ 245 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేష్‌బాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి

పెంబి, ప్రభాతవార్త :



వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని పెంబి ఎస్సై రజినీకాంత్ అన్నారు. శనివారం మందపెల్లి గ్రామ శివారు ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు అందరూ రోడ్డు నిబంధనలు పాటించాలని అన్నారు. సరైన ధృవపత్రాలు లేని పలు వాహనాలకు చాలన్లువిధించారు. పెండింగ్ చాలన్లను క్లియర్ చేసుకోవాలని అన్నారు.

## నీటి సమస్యను తీర్చిన ఎంపిటిసి జైసాగర్‌రావు

లోకేశ్వరం, ప్రభాతవార్త :



తమ కాలనీలో గత 15 రోజులుగా నీళ్లు రావడం లేదని, పేదరికం గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం రెండు పడకల గదుల ఇళ్లను కట్టించి ఇచ్చి కనీస వసతులు కల్పించలేకపోయిందని శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఇట్టి విషయాన్ని స్థానిక ఎంపిటిసి జై సాగర్‌రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన దాదాపు 5000 రూపాయల సొంత ఖర్చులతో సింగిల్ ఫేస్ మోటారును బాగుచేయించి నీటి సమస్యను తీర్చారు. కాలనీవాసులు నీటి గురించి పడుతున్న అవస్థలను గుర్తించి మరమ్మత్తులు చేయించినందుకు ఎంపిటిసి జై సాగర్‌రావుకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజు లక్ష్మి, వరలక్ష్మి, రేణుక, విటోలి రజిత, మర్రి సువర్ణ,సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

ముధోల్, ప్రభాతవార్త : బాసర గోదావరి వద్దగంగపుత్రులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి నిత్యం వేల సంఖ్యలో వచ్చే భక్తులు గోదావరి నది వద్ద స్నానాలు చేసి అమ్మవారి దర్శనానికి వస్తారు. గోదావరి నది వద్దకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలుగకుండా మెట్లపైన ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని, మట్టిని గంగపుత్రులు తొలగించారు. భక్తులకు ఎలంటి ఇబ్బందులు కలుగకఉండా చెత్తచెదారం ఈ సందర్భంగా గంగపుత్రులకు భక్తులు, గ్రామస్థులు అభినందించారు.

# నిర్మల్ వార్త

## చిరుధాన్యాలు తిని ఆరోగ్యంగా ఉండండి

సారంగాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని జామ్ హైస్కూల్‌లో పోషణపక్షం కార్యక్రమం సూపర్‌వైజర్ విజయగౌరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విజయగౌరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కూడా చిరుధాన్యాలు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. చిరుధాన్యాల ప్రదర్శనలు ఇచ్చి పదార్థాల గురించి పిల్లలకు తెలియజేశారు. అనంతరం పిల్లలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ స్వరూప, జ్యోతి, విజయ, పుష్ప, జ్యోతి, సావిత్రి, సరోజని, ఆయాలు పాల్గొన్నారు.

## బిజెపి సోషల్ మీడియా కన్వీనర్‌గా తిరుమల చారి

సారంగాపూర్, ప్రభాతవార్త :



బీజేపి నిర్మల్ జిల్లా స్టేట్ ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్‌గా వెలిశాలి తిరుమల చారిని నియమిస్తున్నట్లు స్టేట్ ఐటి, సోషల్ మీడియా వెంకటరమణ, ఆదిలాబాద్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య ద్వారా తెలియజేశారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు ప్రతీ ఒక్కరికి ధాన్యవాదాలు తెలుపుతూ కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలిపారు. తిరుమల చారిని పార్టీ గుర్తించి నియమించినందుకు మండల బిజెపి కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు ఇంటి వద్దకే

ఖానాపూర్, ప్రభాతవార్త : భద్రాద్రి సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని ఈనెల 30వ తేదిన జరుగనుందని, ఇట్టి కళ్యాణ మహోత్సవంలో ఉపయోగించిన తలంబ్రాలు ఇంకా పోస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నిర్మల్ జిల్లా తపాల సబ్ డివిజన్ అధికారి షఫీ ఉద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుబాటులో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులో కానీ, సబ్ పోస్ట్ ఆఫీసులో రూ.150 చెల్లిస్తే స్వామి వారి కళ్యాణోత్సవ తలంబ్రాలు 20 గ్రాములు, 2 ముత్యాలు, ప్రసాదం నేరుగా తపాల శాఖ ద్వారా తమ ఇంటి వద్దకే చేర్చేలా అవకాశం తెలంగాణ ప్రజలకు అవకాశం కల్పించిందని తెలిపారు. రూ.450 చెల్లిస్తే గోత్ర నామాలపై అర్చనలు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదిలోపు తమకు అందుబాటులో ఉన్న పోస్ట్ కార్యాలయంలో లేదా అందుబాటులో ఉన్న పోస్ట్‌మ్యాన్‌లకు భక్తులు రుసుము చెల్లించి పేరు, గోత్రనామాలు, వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.

## డా.కృష్ణంరాజు చేతులమీదుగా వీడియో సాంగ్ ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : అమ్మ నన్ను విడిచి వెళ్లిపోయావా అనే వీడియో సాంగ్‌ను ప్రముఖ కంటి వైద్యులు ఉప్పు కృష్ణంరాజు చేతులమీదుగా శనివారం రోజు ఆవిష్కరించారు. కళా మ్యూజిక్ క్రియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉడుత నవీన్ హీరోగా గుండు గంగరాజు రచించిన ఈ వీడియో సాంగ్ ఆవిష్కరణ సందర్భంగా ఎస్‌హెచ్ ప్రొడక్షన్ అధినేత డాక్టర్ వెన్నపు శోభారాణికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాటలో హీరోగా నటించిన ఉడుత నవీన్, రచయిత గుండు గంగరాజు, వెన్నపు శోభారాణి, నిర్మల్ టీవీ సినిమా కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు జన్ను అనీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమయ్య, కోశాధికారి గాజరి రాజేశ్వర్, రచయిత దాసండ్ల అంజయ్య, సురేంధర్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజేపికి చరమగీతం పాడాలి

**-బిజేపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం**
**-బిజేపి నుండి దేశాన్ని రక్షించుకుందాం**
**-సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**

మంచిర్యాల, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య యాత్ర శనివారం మంచిర్యాల జిల్లాకు చేరుకున్న సందర్భంగా బస్టాండ్ నుండి ఐబీ చౌరస్తా వరకు బైక్ రానయలీ, ప్రదర్శన జరిగింది. ముఖ్యంగా ఈ దేశంలో బిజేపి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న సందర్భంలో బిజేపి విధానాలు, దాని ప్రమాదం అన్ని విషయాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం కొరకు ఈ యాత్ర జరిగింది. సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ దేశంలో 15 మంది అత్యధికంగా సంపన్నులు ఉన్నారని, ఆదాని, అంబానీ లాంటి వారిపై బిజేపి ప్రభుత్వం ఈడీ, ఐటి, సిబిఐ దాడులు ఎందుకు నిర్వమించడం లేదని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నించే వారిపైనే ఈడీ, ఐటి,సిబిఐ దాడులు చేస్తూ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. దాడుల అనంతరం కాషాయ కండువా కప్పుకోగానే కేసులు లేకుండా కుళ్ళు రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆయిల్ చమురు ఒక డ్రమ్ము ధర 150డాలర్లు ఉండుదనా, ప్రస్తుతం అది 70 డాలర్లకు చేరిందన్నారు. అటువంటప్పుడు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలే తప్ప పెంచడమేనని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. మరో వైపు కార్పొరేట్లకు 10శాతం రాయితీలు ఇస్తూ పన్ను రద్దును చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీ మొదటి నుండి ప్రజల పక్షంలో పని చేస్తుందన్నారు. ధర్నా చౌక్ కోసం ఆందోళనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికుల 73 రకాల షెడ్యూల్ పరిశ్రమ కార్మికుల సమస్యల పైన ఇలా స్కీం వర్కర్‌తో పాటు సంఘటిత, అసంఘటిత కార్మిక సంఘాల పక్షాన ఎర్ర జెండా నేతృత్వంలో ఎన్నో ఉద్యమాలు చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ దేశంలో బిజేపి అధికారులకు వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రశ్నించే నాయకుల పైన, సామాజిక సంఘాలపైన, పత్రిక విలేకరులపైన, మహిళలపైన దాడులు విపరీతంగా పెరిగిపోయినాయని దేశంలోనే ప్రభుత్వ సంస్థలన్ని ప్రైవేటు వాళ్లకు దార దత్తం చేస్తుందని మతం పేరుతో, కులం పేరుతో,ప్రాంతం పేరుతో భారతదేశాన్ని,రాష్ట్రాన్ని ముక్కలుగా చేస్తుందిన ఈ తరుణంలో నిన్నటి రోజున పార్లమెంట్లో ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సభ్యత్వం కూడా బిజేపి కక్షగట్టి రద్దు చేసిందని అంటే ఈ రోజు దేశాన్ని ఎటువైపు తీసుకోళ్తుందో ప్రజలు ఆలోచించాలి. ఇప్పటికైనా బిజేపిని ఓడించే దిశగా ప్రజలందరూ చైతన్యంతో ముందుకెళ్లని పిలుపునిచ్చారు. ఫైళ్ల ఆశయ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అమరులైన భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి మహా యోధుల ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా బిజేపి మతోన్మాద మనువాద రాజకీయాలకు ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం యాత్ర బృందానికి శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులు, పశు మిత్ర వర్కర్స్, ఐకెపి వివోఏలు, పోడు భూముల సమస్యలపై గిరిజనులు, వరద ముంపు సమస్యపై పేదలకు ఇళ్ల స్థాలాల సమస్యలపై, ఆయా సంఘాల నాయకులు, ప్రజలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమావేశంలో సిపిఐఎం రాష్ట్ర కమిటి సభ్యులు జయలక్ష్మి, జగదీషన, ఆదివయ్య స్కైలబ్ బాబు, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాన ప్రకాష్, కనికరపు అశోక్, ఎర్మ పున్నం, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, గోమాస అశోక్, దాగం రాజారాం, దూలం శ్రీనివాస్, బోడంకి చందు, బాలజి, మండల నాయకులు దేవదాస్, శ్రీకాంత్, శంకర్, రామస్వామి, మోహన్, కుమారస్వామి, తిరుపతి, శోభ, అబ్దుల్లా, బుచ్చయ్య, జయ, లింగన్న, విజయ, రాజ్ కుమార్, భాగ్యరాజ్, కుమారి, అవిజ్, కృష్ణమాచారి, తాండ్ర అనిల్, చంద్రయ్య, నవీన్, రవి, నాయకులు ఈ యాత్రకు మద్దతుగా మున్సిపలన చైర్మన్ పెంట రాజయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, బిఆరఎస్ టౌన్ ప్రెసిడెంటన పల్లెపు తిరుపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి విధించిన జైలు శిక్షకి నిరసన దీక్ష చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



రాహుల్ గాంధీకి విధించిన జైలు శిక్షకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. డిసిసి అధ్యక్షులు ఏఐసీసీ మెంబర్ కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నాయకులు, మండల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా ఇవాళ రాహుల్ గాంధీ జైలు శిక్ష విధించడం జరిగింది. అని, ప్రతిపక్ష పార్టీల పైన ఈడీ, సిబిఐ రైడ్‌లు చేపించడం ద్వారా దేశంలో ఎమర్జెన్సీ పాలన సాగుతుందని విమర్శించారు. బిజేపి ఆగడాలు పెరిగిపోతున్నాయని వారు చేసిన తప్పులను ఎత్తి చూపిన వారిని ఇలా వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ఎన్ని అరాచకాలు చేసిన కాంగ్రెస్ పార్టీ భయపడే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండీ అరీఫ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమల రాజు, డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్, ఎంపీపీ అన్నం చిన్నన్న-మంగ, వైస్ ఎంపిపి దేవేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గుత్తికొండ శ్రీధర్, హాజీ, కొలా నాగర్జున, రాజేష్, సూరంచంద్రమౌళి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పు సుమన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చాతరాజ్ రాజేషన, మైనార్టీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, ముఖరాంజా, తోట రాజయ్య, సందీప్, చెందు, చిన్నయ్య, చంద్ర శేఖర్, చిన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మి పార్టీ ఆధ్వర్యంలో “బస్తి బాట” కార్యక్రమం ప్రారంభం

మంచిర్యాల, ప్రభాతవార్త



శనివారం రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాలలో ఆమ్ ఆద్మి పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ నయీం పాషా ఆధ్వర్యంలో “బస్తీ బాట” కార్యక్రమం ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మలెం మధు, నల్లా నాగేంద్రప్రసాద్, నయీం పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమం శనివారం నుండి మొదలుకొని ఏప్రిల్ 13వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోకి ఈ బస్తీ బాట కార్యక్రమం వెళుతుంది అని ప్రతి గడప గడపకు వెళ్లి అక్కడి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని వాటన్నింటిని ఒక నివేదిక తయారు చేసి వాటి పరిష్కారం కోసం జిల్లాలోని ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం, రానున్న రోజుల్లో సమస్యలు ఉన్న ప్రాంత ప్రజలను కలుపుకొని శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకో లాంటి కార్యక్రమాలు చేస్తూ ఆ సమస్యలు పరిష్కారము అయెంత వరకూ పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం మొదటి విడతగా మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలో తదుపరి రెండో విడుత లక్షెట్టిపెట మున్సిపాలిటీలో మిగతా మండల గ్రామ పంచాయతీలలో ఉంటుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గలలో కూడా ఈ బస్తీ బాట కార్యక్రమాలు చేపట్టి మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆమ్ ఆద్మి పార్టీ ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేసే విషయంలో ముందు ఉండే పార్టీగా సిద్దం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆమ్ ఆద్మి పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మలెం మధు, జిల్లా సీనియర్ నాయకులు నల్లా నాగేంద్రప్రసాద్, మంచిర్యాల నియోజకవర్గ కో-ఆర్డినేటర్, నయీం పాషా, కొంటు రాజు, చింతకింది తిరుపతి, శ్రీకాంత్, రామకృష్ణా రెడ్డి, మున్న, హరీష్, బూడిద తిరుపతి, మేకల శ్రీనివాస్, వంశీ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్లో ఘనంగా కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేటలోని లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కిండర్ గార్డెన్ పూర్తి చేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం కిండర్ గార్డెన్ డిప్లమా సర్టిఫికెట్స్ అందించారు. పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ కుమార్ మాట్లాడుతూ యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం కిండర్ గార్డెన్ డిప్లమా సర్టిఫికెట్ అందజేస్తాము. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పిల్లలకి చదువుపై మరింత ఆసక్తి కలుగుతుంది. విద్యార్థులలో దాగివున్న అంతర్గత శక్తిని బయటికి తీయడమే నిజమైన విద్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మినిమల శ్రీనివాస్, డైరెక్టర్ మహమ్మద్ హామీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## పునరుద్దరణ తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నస్పూర్, ప్రభాతవార్త



మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తీగల పహాడ్ ప్రాథమిక పాఠశాల 10లక్షల అంచానా వ్యయంతో కల్పించిన పలు మౌలిక వసతులు, అభివృద్ధి, పునరుద్దరణ చేసిన తరగతి గదులు, వంటశాలలు వంటి తదితర వాటిని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు, సినియర్ నాయకులు తిప్పరి రామయ్య, తిప్పని బానేష్, బాకం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు పోషణ పక్వడా అవగాహన కార్యక్రమం

జన్నారం, ప్రభాతవార్త



పాఠశాల విద్యార్థినిలకు పోషణ ప్వడా అవగాహన కార్యక్రమం నిర్వమించారు. పోషణ పక్వడా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున జన్నారం మండలంలోని రంపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని కిషోర బాలికలకు చిరుధాన్యలు, రక్తహీన తలపై ఏసిడి ఎసన సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను సమతుల్య పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత గురించి బాలికలకు వివరించారు. యుక్త వయస్సు నుండే ఆహారంలో తృణధాన్యాలు తీసుకుంటే రక్తహీనతను పూర్తిగా తగ్గించవచ్చని దానితో పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదల అభివృద్ధికి దోమదం చేస్తుందని తెలిపారు. ఈ పోషణ పక్వడా కార్యక్రమాలు ఈ నుల నుండి వచ్చే నెల మూడవ తేదీ వరకు అన్ని ఆంగన్వాడి సెంటర్లలో నిర్వహిస్తామని సూపర్‌వైజర్ పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సులోచన, పాఠశాల ఉపాధ్యాయులు, అంగాన్వడి టీచర్లు సుశీల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం అభినందనీయం

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :*



దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పుస్కార్-2023లో జిల్లాలోని గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి జిల్లాస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 73 రాజ్యాంగ సవరణ ద్వారా ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు ఎన్నో అధికారాలు కల్పించడం జరిగిందని, 9 విభాగాలలో జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెంచేందుకు చర్యలు తీసుకోవడం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజల జీవన ప్రమాణం పెంచే విధంగా అందరూ సమిష్టింగా పనిచే గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. జిల్లాలోని 9 మండలాలలో 13 గ్రామ పంచాయతీలకు 27 అవార్డులు అందజేయడం జరిగిందని తెలిపారు. జైనూర్ మండలంలో మార్లవాయి గ్రామ పంచాయతీకి 5 విభాగాలలో, జంగాం గ్రామ పంచాయతీకి 2 విభాగాలలో, దాబా గ్రామ పంచాయతీకి 3 విభాగాలలో, సిర్పూర్ (టి) మండలం వేంపల్లి గ్రామ పంచాయతీకి 7 విభాగాలలో, కౌటాల గ్రామ పంచాయతీకి 2 విభాగాలలో ఆసిఫాబాద్ మండలం ఆడ గ్రామ పంచాయతీకి 1, సిర్పూర్ యు మండలంలోని మహగా, పాములవాడ గ్రామ పంచాయతీలకు 1 చొప్పున, వాండికి మండలంలోని బంబార దాబా గ్రామ పంచాయతీకి, కెరమెరి మండలం సావర్‌కేడ గ్రామ పంచాయతీ, లింగాపూర్ మండలం కొత్పల్లి, రెబ్బెన మండలం నంబాల గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు బహుమతులు ప్రధానం చేసి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించుటకు గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు, త్రాగునీరు, అంతర్గత రహదారులు వసతుల కల్పనలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు సాధించుకోవాలని తెలిపారు.ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల కృషి అభినందనీమని ఇదే స్ఫూర్తిగా మిగిలిన గ్రామ పంచాయతీలు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఎంపీపీలు విమలాబాయి, విశ్వనాథ్, నానయ్య, జడ్పీటిసిలు అరిగెల నాగేశ్వర్‌రావు, కోవ అరుణ, సంతోష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం సమీపిస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :*



వేసవికలాం సమీపిస్తున్నందున్న ప్రజల సంక్షేమం దృష్ట్యా, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సంక్షేమ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం ఉంటూ సంక్షేమం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనిఆవరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వేసవిలో చేపట్టవలసిన జాగ్రత్త చర్యలపై జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, అంబలి పంపిణికి చర్యలు తీసుకోవాలని, నీటి ఎద్దడి సమస్య లేకుండా ప్రతీ రోజు త్రాగునీరు అందించాలని, నీటి సరఫరాలు అతరాయం ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వడదెబ్బకు గురైన బాధితుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, బస్సు షెల్టర్ లేని ప్రాంతాలను గుర్తించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటిలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సేద తీరేందుకు చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పంచాయతీ, మున్సిపల్, పంచాయతీరాజ్, అగ్నిమాపక శాఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లాలు అంతర్గత అర్హదారులు, సోషల్ అడిట్ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేసేందుకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌తో బాధితుల ప్రాణాలు నిలబెట్టవచ్చు

**-డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సీతారాం నాయక్**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*





సీపీఆర్‌తో బాధితుల ప్రాణాలు నిలబెట్టవచ్చని. సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరు అవగామన కల్గి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారాంనాయక్ అన్నారు. శనివారం తెలంగాణ ప్రభుత్వం మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ సీహెచ్‌సీలో దహెగాం, పెంచికల్‌పేట్,లోనవెల్లి, బాబాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిన తర్వాత ఇటీవల కాలంలో కార్డియాక్ అరెస్ట్, ఆకస్మాత్తుగా గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయని, యుక్త వయస్సులో ఉన్నవారు, చిన్నారులు కూడా మృత్యువాత పడుతున్నారని అన్నారు. వరుస గుండె పోటు మృతుల ఘటనలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైన గుండెపోటు సంఘటనల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సీపీఆర్ చేసే విధాంపై దృష్టిసారించిందని అన్నారు. గుండెపోటు వచ్చిన వక్తులకు వైద్యం అందించేలోపు సీపీఆర్ ప్రక్రియ నిర్వహిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం ట్రైనర్లు డాక్టర్ నేహ, డాక్టర్ అజీంలు సీపీఆర్‌పై వైద్య సిబ్బంది శిక్షణ కల్పించారు. గుండెపోటు వచ్చిన సందర్భంలో సీపీఆర్ ప్రక్రియ అదేది చాలా ప్రధామైందని గుండెపోటు వచ్చిన వ్యక్తికి ఆలస్యం చేయకుండా వెంటనే చేతులతో కొన్ని నిమిషాల పాటు ప్రెస్సింగ్ చేస్తే తిరిగి గుండె పనిచేస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా మనిషి ప్రాణాలను తిరిగి నిలబెట్టవచ్చని ప్రతీ ఒక్కరు దీనిపై అవగాహన కల్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటేశ్వర్‌రావు, సీహెచ్ఓ ఐజాక్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పోషకాహారంపై అవగాహన

*కౌటాల,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ మందిర్ ప్రాంగణంలో మండలంలోని గర్భిణీలకు, కిశోర బాలికలకు పోషకాహార విలువలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భఇణీలకు,కిశోర బాలికలకు వైద్యసిబ్బంది రక్త నమూనాలు సేకరించారు. గర్భిణీలకు ఎంత రక్తం ఉండాలి, రక్త పెరగడానికి ఎలాంటి ప ఓషకాహారం తీసుకోవాలనే దానిపై హెల్త్ సూపర్‌వైజర్ పావని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సఖీరా బేగం, ఏఎన్ఎంలు రజిని, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.జిజబాయి, సుజాత అనిత, ఆర్ జిజాబాయి, విజయ,సరోజ, ఆశ కార్యకర్తలు మెగ్రబాయి, నిర్మలలు ఉన్నారు.

# రక్తహీనతపై అవగాహన

*కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని శిశుమందిర్ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోషన్ ఫక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తహీనతపై హెల్త్ సూజర్ వైజర్ సుమతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ పోషణ పక్షం ఈనెల 20 నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ రబ్బయల, ఎన్ఎం రమాదేవి, ఏడబ్ల్యూటీఎస్ వజ్రమ్మ, లక్ష్మి, పావని, ఆశా వర్కర్లు పద్మ, సురేఖ, అనీత, సర్వసతి, లక్ష్మి, తల్లులు, లబ్దిదారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ బాడీ సమావేశానికి తరలిరండి

*రెబ్బెన,ప్రభాతవార్త :*



సీపీఐ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశాన్ని ఈ నెల 26న మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్నట్లు సీపీఐ జనరల్‌బాడీ సమావేశానికి సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం గోలేటిలోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఉమ్మడి జిల్లా సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరు అవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక,రైతు, వ్యతిరేక విధానాలపై ఈ జనరల్ బాడీ సమావేశంలో చర్చిం భవిష్యత్ ఉద్యమాలకు శ్రీకారం చుడతారని అన్నారు. సీపీఐ పార్టీ జనరల్ బాడీ సమావేశానికి రెబ్బెన మండల నాయకులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిల్లా నర్సయన, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బాబు నాయక్, సీపీఐ నాయకులు యన్నం శ్రీనివాస్‌రావు, రాకేష్, రమేష్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను ఢీకొట్టాలంటే సాధ్యం కాదు

**-కార్యకర్తల బాగోగులు కోసమే ఆత్మీయ సమ్మేళనాలు**
**-జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



60 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి తెలంగాణ వచ్చాక తొమ్మిది ఏండ్లలోనే అభివృద్ధితో బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులు హాజరయ్యారు. బోథ్ నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి మార్గంలో నడపడానికి అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు ఎప్పుడు మేము రుణపడి ఉంటామని బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ అన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని, పార్టీ కార్యకర్తలను సొంత బిడ్డల చూసుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ బీజేపీ నాయకులవి మాటలు తప్ప చేతలు లేవని, బ్యాంకులను ముంచేసిన వ్యక్తులు విదేశాల్లో సంతోషంగా ఉన్న వాళ్లను వదిలేసి రైతుపై రాజకీయం చేస్తారని, లేదంటే సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని దూషించడం, ముఖ్యమంత్రిని వారి కుటుంబ సభ్యులను వేధించడం ఇవి తప్ప వాళ్లకు ప్రజలకు ఏదైనా చేయాలని ఆలోచనలేదన్నారు. ఆ రోజు శివుడు నెత్తిమీద గంగను తీసుకొస్తే నేడు తెలంగాణ సీఎం కేసీఆర్ ఇంటింటికీ గంగని తీసుకొచ్చిన దేవుడు కేసీఆర్ అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ గంగాధర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని మాటలు చెప్పిన తెలంగాణ ప్రజలు నమ్మరని, రెండుసార్లు అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కే పట్టాభిషేకం చేయించి హ్యాట్రిక్ విజయాలు సాధిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర నాందేడ్‌లో మీటింగ్ పెట్టిన కొన్ని రోజులకే అక్కడి ప్రభుత్వం రైతులకు రైతుబంధును ఇస్తానని హామీ ఇచ్చారని, మరోసారి సీఎం కేసీఆర్ మహారాష్ట్రలో సభను పెట్టాలని అక్కడి రైతులు కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్నారన్నారు. అనంతరం కజ్జర్ల గ్రామస్తులు ముఖ్యఅతిథులకు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, కన్వీనర్ తోట వెంకటేష్, ఝరి సొసైటీ చైర్మనన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దేవారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా ప్రకాష్, జీవన్‌రెడ్డి, సునీతారెడ్డి, రాజేశ్వర్, శాస్త్రీ, వెంకట్‌రెడ్డి, పొచ్చన్న, గజానంద్, సత్యనారాయణ, రమేశ్, సంతోష్, మహేశ్, ప్రశాంత్, మల్లేష్, మున్నా, రాంబాబు, పల్లవి, శ్రీకాంత్, రాజశేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

పట్టణ వాసులకు మౌలిక వసతుల కల్పనతో సహా, పట్టణ సుందరీకరణను ఎమ్మెల్యే జోగురామన్న ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలను మంజూరు చేస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతు ందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన కూడళ్ల సుందరీకరణ తుది దశకు చేరుకున్న నేపధ్యంలో శనివారం ఆయన పనుల పురోగతిని పర్యవేక్షించారు. స్థానిక వినాయక్‌చౌక్, అంబేద్కర్ చౌక, నేతాజీ చౌక్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలుచేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ పట్టణ వాసులకు అన్ని రకాల



మౌలిక వసతులను కల్పించడంతో పాటు సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఆయన వెంట డీఈ తిరుపతి, ఎస్సై నరేందర్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యనే...

**- కాంగ్రెస్ నాయకులు పెందూర్ ప్రభాకర్, పుర్క బాపురావ్**

ఉట్నూర్, ప్రభాతవార్త:

సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి విధించిన రెండు సంవత్సరాల జైలు శిక్ష నేపథ్యంలో ఒక నెల రోజులుపై కోర్టుకు ఆప్పీల్ చేసుకొనే అవకాశం ఉన్నప్పటికీ కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భరత్ జుడో యాత్ర స్పందనకు నరేంద్ర మోడీ అమిత్‌షాలు భయపడి ఆయనను ఇరకాటంలో పెట్టాలని ఉద్దేశంతో ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఖానాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పెందూర్ ప్రభాకర్, పుష్కర బాపురావ్ ఆరోపించారు. శనివారం ఉట్నూర్‌లో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గాంధీ కుటుంబం స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లి ప్రాణాలు అర్పించారని, సత్యం, ధర్మం న్యాయం కోసం ఎంతవరకైనా వెళ్తారని, దేశంలో సమైక్య భావనతో కులమత బేదాలు లేకుండా దేశ ప్రజలు సంక్షేమం కోసం కన్యాకుమారి నుంచి కాశీర్మర్



వరకు భారతన జుడో పాదయాత్ర ద్వారా ప్రజలను ఏకం చేసి ప్రజాభిమానాన్ని చురుగొన్న రాహుల్ గాంధీని ఓర్వలేక బీజేపీ కుట్రపూరిత చర్యల్లో భాగంగానే పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్

## యువత ఆటల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

**- మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. శనివారం మెండాపల్లి గ్రామంలో జై భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రికెట్ పోటీలు ప్రారంభించారు. రాథోడ్ రమేశ్ మాట్లాడుతూ ముందుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. యువకులు క్రికెట్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలని అన్నారు. క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం భీంరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ దీపక్‌సింగ్ షెకావత్, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు శివకుమార్ జైస్వాల్, జిల్లా నాయకులు కేంద్రే బాలాజీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దిలీప్ మోరే, మండల ఉపాధ్యక్షులు రాథోడ్ భీంరావ్, చరక్ సుదీర్, రాజ్ వర్ధన్ మస్కే, మెస్రం జై రామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదు

జైనథ్, ప్రభాతవార్త:



పోషణ్ అభియాన్ పోషణ పక్షం సరైన పోషణ, ఆరోగ్య తెలం గాణ, పోషణ లోపం ఏ ఊరిలో కనిపించ కూడ దని ఐసీడీఎస్ జైనథ్ ప్రాజెక్టు అధికారి అన్నా రు. శనివారం జైనథ్ గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, గ్రామ కార్యదర్శి ముజీబ్ ఖాన్, గ్రామపెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తల్లులు, కిశోర బాలికల పోషన పక్వాడ కార్యక్రమంలో భాగంగా అందిరికీ చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఏడవ తరగతి మధ్యలో వారికి వ్యాసరచన పోటీలను అంగన్‌వాడీ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఏర్పాటు

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పంచముఖ హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా పాలిక్ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కట్ట భూమేష్, కోశాధికారి కట్కూరి సాయి, ఉపాధ్యక్షుడిగా కదం వినయ్, కార్యదర్శులుగా గంగాజి, నిఖిల్ పటేల్, కలెరి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా వేముల కిష్టయ్య, బొడ్డు శ్రీనివాస్, ముంచుకుంట సంతోష్, లడేవార్ క్రాంతి, పుంద్రు రాకేష్‌రెడ్డి, మెర్గు సాయి, కుశాల్‌రెడ్డి, పోశెట్టి, గజానంద్, రోహిత్ ఎన్నుకున్నారు.

## చిరుధాన్యాలపై గ్రామస్తులకు అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోషక పక్షం కార్యక్రమం శనివారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ హరీశ్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు రక్త పరీక్షలు చేపట్టారు. ఈసందర్భంగా ఏసీడీపీఓ నర్సమ్మ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి తల్లులు గనుక ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఎటువంటి ఆహారం తీసుకోవాలో, ఎటువంటి ఆహారం తీసుకోకూడదు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో వనజరెడ్డి, ఏసీడీపీఓ నర్సయ్య, సూపర్‌వైజర్ విజయ, అంగన్‌వాడీ టీచర్లు రమణ, మంజూల, పద్మ, గంగమ్మ, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, సుమలత, రాజేందర్, నాగేందర్ పాల్గొన్నారు.

# సీపీఆర్ ద్వారా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలు కాపాడవచ్చు

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



సీపీఆర్ చేయడం ద్వారా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ఆవరణంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చాలామంది గుండెనొప్పి కారణంగా మీతిచెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికి సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుండెపోటు కారణంగా ఆకస్మాత్తుగా కిందపడిపోయిన వ్యక్తి చాతి మధ్యలో చేతులతో ఒత్తుతూ సీపార్ చేయడం ద్వారా ఆ వ్యక్తి తిరిగి స్పృహలోకి వచ్చేలాగా చేసి అనంతరం చికిత్స అందించవచ్చని తెలిపారు. సీపీఆర్ చేయడం ప్రతీ వ్యక్తి నేర్చుకోవల్సిన అవసరం ఉందని, గుండె నొప్పికి గురైన వారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆదరణను చూసి ఓర్వలేకే అనర్హత వేటు

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అనర్హత వేటు వేశారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీని ఎంపీ పదవి నుంచి అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. తమ నాయకుడిపై ఎన్ని తమ నాయకుడిపై ఎన్ని కేసులు పెట్టి జైలుకు పంపించినా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచి పెడుతున్న, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ తీరును వ్యతిరేకిస్తూ మాట్లాడిన రాహుల్ గాంధీపై ప్రధాని మోడీ కక్షగట్టారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జితేందర్, భగవాన్, ఉత్తం, మాణిక్‌రావు, జహీర్, వెంకట్‌రావ్, తులసిరాం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్సై

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం స్థానిక ఎస్సై రవీందర్ సందర్శించారు. మాస్ కాపీలకు తావు ఇవ్వకుండా విద్యార్థులు తమ తెలివితేటలతో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు సూచించారు. ఎలాంటి ఆటంకం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపూర్ గ్రామంలో ఏనుపోతుల నర్సింగ్ మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగు రామన్న బాధిత కటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఉరాడే దిలీప్, సాయినాథ్, గడ్డం పోతారెడ్డి తదితరులు ఉన్నారు.

## జాతీయ పంచాయతీలా అవార్డులు

వేమనపల్లి, ప్రభాతవార్త

2021-22 సంవత్సర జాతీయ పంచాయతీ అవార్డులు మంచిర్యాల జిల్లాఒ క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో జిల్లా స్థాయిలో జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రమైన, గ్రామపంచాయతీ రెండోవ స్థానం కనబరిచింది. శనివారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ట్రైనీ కలెక్టర్ గౌతమి సమక్షంలో వేమనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కుబిడ్ మధుకర్, కార్యదర్శి సిరాజ్‌లకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ సభ్యురాలు ఎన్. భాగ్యలక్ష్మి, బి.రాహుల్, జెడ్పీ వైస్ చైర్ పర్సన్, టి.సత్యనారాయణ, ఎంపీపీ కోళి స్వర్ణలత, డిఆర్డిఒ శేషాద్రి, జెడ్పి సిఇఒ కే.నరేందర్, డిపీఒ వెంకటేశ్వర్ రావు,ఎంపిడిఒ అల్లూరి లక్ష్మయ్య, ఎంపీఒ శ్రీపతి బాపు రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కార్యదర్శులున్నారు.

## ఆర్కే న్యూటెక్ గనిపై సెల్ఫ్ రెస్క్యూవర్ పై అవగాహన కార్యక్రమం

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే న్యూటెక్ గనిపై భూగర్భ గనుల్లో విష వాయువు వెలువడి నప్పుడు తమను తాము రక్షించుకునేందుకు విని యోగించే సెల్ఫ్ రెస్క్యూవర్‌పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. శనివారం ఆర్కే న్యూటెక్ గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రెస్క్యూఇంచార్జి రామ్మోహన్, గని ఎస్ఓఎం ఇ.స్వామిరాజు ఉద్యోగులకు అవగాహన కల్పించారు. భూగర్భ గనుల్లో విషవాయువు వెలువడినప్పుడు ఉద్యోగులు తప్పకుండా వ్యక్తిగత భద్రత పరికరం(సెల్ఫ్ రెస్క్యూవర్)ను తప్పకుండా వినియోగించాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు తొందరపాటుతో కాకుండా ప్రశాంతంతా వినియోగించాలని తెలిపారు. ప్రతి ఉద్యోగికి సెల్ఫ్ రెస్క్యూవర్‌పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. సింగరేణి యాజమాన్యం ఖర్చుకు వెనుకాడకుండా ఉద్యోగుల రక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉద్యోగులందరూ విధి నిర్వహణలో సరియైన రక్షణ పరికరాలు ధరించాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ, ప్రమాద రహిత సింగరేణిని సాధించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం రెస్క్యూ సిబ్బంది సెల్ఫ్ రెస్క్యూవర్‌ను ఎలా వినియోగించాలో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గని ఇంచార్జి రక్షణాధికారి డి.శంకర్, తెబొగకాసం ప్రతినిధి బుస్స రమేష్, సీనియర్ సంక్షేమధికారి పాల్ సృజన్, పిట్ ఇంజనీర్ రాజగోపాలచారి, ఇంజనీర్ కృష్ణ, సర్వే అధికారి పిచ్చేశ్వర్ రావు, జేఒ స్టాన్లీ జోన్స్, అండర్ మేనేజర్లు మిట్టపల్లి శ్రీనివాస్, పరమేశ్వర్ రావు, సూపర్‌వైజర్లు తిరుపతి రెడ్డి, కరుణాకర్ రాజు, వెంకటేశం, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుల ఎన్నిక

లక్షెట్టిపేట, ప్రభాతవార్త





లక్షెట్టిపేట పట్టణం లోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కోసం కారుకూరి సురేందర్ గడికొప్పుల కిరణ్‌లు పోటీ చేయగా ప్రధాన కార్యదర్శి కోసం ఎస్.ప్రదీప్ కుమార్, నేరేళ్ల రాజేశ్వర్‌లు పోటీ చేశారు. నూతన అధ్యక్షుడిగా కారుకూరి సురేందర్, ప్రధాన కార్యదర్శిగా నేరేళ్ల రాజేశ్వర్ ఎన్నికయ్యారు. గెలుపొందిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు న్యావాదులు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల అధికారిగా గోవింద్ రావు వ్యవహరించారు.

## ఆకట్టుకున్న శ్రీ రామాయణ ప్రవచనాలు

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీ సీతారామ చంద్ర కళ్యాణ మహోత్సవ సందర్భంగా మంచిర్యాల ఓవర్ బ్రిడ్జి చెన్నూర్ గేట్ వద్ద వికాస తరంగిణి వారు ఏర్పాటు చేసిన శ్రీ రామాయణ ప్రవచనాలు ఆకట్టుకుంటున్నాయి. పొడిచేటి విజయలక్ష్మీచే ఈ నెల 23 నుండి 30వరకు ప్రవచనాలు కొనసాగుతాయి. ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు శ్రీ రామాయణ ప్రవచనాలు, సాయంత్రం 5:30 గంటలకు శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము, సాయంత్రము 6గంటల నుండి 7:30 వరకు శ్రీరామాయణ ప్రవచనాలు కొనసాగుతున్నాయి.

## కౌటాల తహసీల్దార్‌గా సాయన్న

కౌటాల,ప్రభాతవార్త :



కౌటాల తహసీల్దార్‌గా శనివారం సాయన్న బాధ్యతలు స్వీకరించారు. గతంలో కెరమెరిలో విధలు నిర్వహించి బదిలీపై కౌటాలకు వచ్చారు. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సాయ్యను కౌటాల ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి -చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్- డాక్టర్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కంటి శిబిరంలో 15 మంది హాజరు కాగా ఇందులో 10 మందికి శస్త్ర చికిత్స అవసరమని ఈ సందర్భంగా లయన్ డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్యపడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని తెలిపారు. ఉచిత కంటి శిబిరం ప్రతీ శనివారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసీ,గోపి పాల్గొన్నారు.

## నిర్మల్ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను శనివారం రోజు ఏర్పాటుచేశారు. ఫిబ్రవరి నెలకు గాను అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లకు డ్రైవర్లకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు రూపాయలు కూడా అందజేశారు. అవార్డు గ్రహీతలతో కండక్టర్లు కె.జి.రాం, పొచ్చర గంగాధర్, డ్రైవర్ అంజిఖాన్, అలీంలనఉ డిపో మేనేజర్ సాయన్న సత్కరించారు. అందరూ డ్రైవర్లు, కండక్టర్లు వీరిని ఆదర్శంగా తీసుకుని డిపో అభివృద్ధికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్‌లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, ఎం. సి. విజయేంధర్, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలపై పట్టింపేది...?

**- గిరిజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణావత్ సిద్ధార్థ నాయక్ ధ్వజం**

పెంబి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా పెంబి మండలం పసుపుల గ్రామపంచాయతీకి వెళ్లే వంతెన గత సంవత్సరం నర కింద నిర్మించగా కాంట్రాక్టర్ లోపంతో వర్షాల కారణంగా కూలిపోయి తండాలకు ఇరు వైపుల రాకపోకలు నిలిచిపోయాయి. అయితే గిరిజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణావత్ సిద్ధార్థ నాయక్ శనివారం కూలిపోయిన వంతెనను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు కూడా ప్రభుత్వం స్పందించకోవడం పసుపుల తండా ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు కూడా కల్పించలేకపోయిందని ఆయన మండిపడ్డారు. గిరిజన నియోజకవర్గమైనటువంటి ఖానాపూర్‌లో గిరిజనులు అంటే మరి ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వంతెన పునర్నిర్మాణం ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వేసవి కాలంలో బ్రిడ్జి పనులు చేపట్టకపోతే వచ్చే వర్షాకాలం నాటికి గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని అన్నారు.

# పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయండి

### - ఎమ్మెల్యేకు రైతుల వినతి

ముధోల్, ప్రభాతవార్త :



మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముధోల్ మండలంలోని గన్నోర మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గౌతమ్‌లు ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డిని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు వరి పంటకు బదులుగా మొక్కజొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటలను అధిక విస్తీర్ణంలో రైతులు సాగుచేశారు. పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి రావడంతో బహిరంగ మార్కెట్‌లో పొద్దుతిరుగుడు పంటకు రూ.4500లు క్వింటాల్‌కు ధర పలకడంతో నష్టపోతున్నామని పేర్కొన్నారు. ఎంఎస్పీ ధర రూ.6400 ఉండగా రైతులు నష్ట పోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే జిల్లా అధికారులకు ఫోన్‌చేసి రైతుల సౌకర్యార్థం మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటలు కొనుగోలు కేంద్రా లను ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వం సైతం రైతుల సంక్షేమానికి పాటు పడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకుడు అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సీతారాముల కళ్యాణ తలంబ్రాలు నేరుగా పోస్టు ద్వారా ఇంటికే

ఖానాపూర్, ప్రభాతవార్త :




శ్రీ రామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగే సీతారాముల కళ్యాణ తలంబ్రాలను నేరుగా పోస్ట్ ద్వారా సంబంధిత ఇంటికి చేరుకునేలా భారత ప్రభుత్వం తపాలశాఖ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేశారని తపాలశాఖ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా కడెం మండలం లింగాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బొద్దుల మారుతి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎవరికైనా సీతారామ స్వామి తలంబ్రాలు నేరుగా కావాలి అనుకునే వారు ఆఫీసుకు వచ్చి వారిపేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశం ఈనెల 28వ తేది వరకు కలదని, కావున భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తపాల ఇన్స్‌పెక్టర్ షెయ్‌వొద్దిన్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ బొద్దుల మారుతిలు తెలియజేశారు.

# తెలంగాణలో నియంత పాలన సాగుతోంది

### - బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

### - బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని సోన్ మండలంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పర్యటన, బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి సోన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సిగ్గుచేటని బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, మండల అధ్యక్షులు మేకల ప్రేమ్ కుమార్‌లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నియంత పాలన సాగుతోందని, టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రం పేపర్ లీకేజీ సర్వసాధారణంగా అవుతాయని మంత్రి అనడం, నిరుద్యోగుల పట్ల విద్యార్థుల పట్ల మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తుంద న్నారు. మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలపై ప్రజలకు మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పా లన్నారు. పేపర్ లీకేజీకి సంబంధం ఉన్న మంత్రి కేటీఆర్‌ను మంత్రి పదవి నడుంచఇ భర్తరఫ్ చేయా లన్నారు. రైతులను ఆదు కుంటామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం వడగల్ల వానతో నష్టపోయిన రైతులను ఇప్పటికీ పరామర్శించలేదన్నారు. టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అడ్డుకుంటామని బిజెపి నాయ కులను ముందస్తుగా అరెస్ట్‌చేసి సోన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. నిర్మల్ మంత్రి అక్రమాలను



బయటపెట్టి మంత్రిని ఇంటికి పంపే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మేకల అశోక్, కంతి రవి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దావ సాయన్న, దళితమోర్చా మండల ఉపాధ్యక్షుడు సుంకరి నడుకుడ, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు గుర్రం నారాయణ, తదితరులు ఉన్నారు.

# మద్యంతాగి వాహనాలు నడపకూడదు

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఈ మద్యకాలంలో మద్యంతాగి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పోలీసులకి పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఖానాపూర్ నందు నింధితులకి ఒక్కరోజు జైలు శిక్ష విధించగా వారిని జైలుకు పంపించినట్లు ఖానాపూర్ ఎస్సై శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ఎవరు మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, మద్యంతాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం, అంగవైకల్యం గాని, జరిగి వారి కుటుంబానికి నష్టంచేసినవారవుతారని కావున మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ మూడో సారి విజయ ఖాయం

### - ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఖానాపూర్ నియోజక వర్గంలో అభివృద్ధికే కార్యకర్తలే కీలకమని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండలంలోని శ్యాం పూర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత తీసుకొని వెళ్లాలన్నారు. నియోజక వర్గ అభివృద్ధిలో కార్యకర్తలే కీలక పాత్ర పోషిస్తూ మూడోసారి విజయం సాధించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# బీరప్ప దేవుని గుడి నిర్మాణానికి నిధులు కేటాయించాలి

ముధోల్, ప్రభాతవార్త :



బాసర మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి వచ్చినటువంటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని కురమ సంఘం నాయ కులు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈసందర్భంగా బాసరలో బీరప్ప గుడి నిర్మానానికి నిధులు కేటాయించాలని బాసర సర్పంచ్ లక్ష్మణరావు, సీనియర్ నాయకుడు జ్ఞాని పటేల్, పిఎసిఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, నూకం రామారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి గుడి నిర్మానానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ పథకలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ముధోల్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బాసర మండల కేంద్రంలోని జిఎం గార్డెన్‌లో నిర్వహించిన తొలి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు బాసర శ్రీ జ్ఞాన



సరస్వతి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. బీఆర్ఎస్ పార్టీ సమ్మే ళనంలో పాల్గొని మాట్లా డారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు నాయకులు, కార్య కర్తల మధ్య ఆత్మీయ అను బంధాన్ని బలోపేతం చేస్తా యన్నారు. దేశంలో ఎక్కడా కూడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలువుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జాతీయస్థాయిలో ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయన్నారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలి

### - ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ నియోజక వర్గ ప్రజలు సుఖశాంతులతో, పాడి పంటలను చల్లంగా ఉంచాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లాకేంద్రమైన ఆదిలాబాద్ దుర్గానగర్‌లో గల దుర్గామాత ఆలయంలో జైనథ్ మండల ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, మండలంలోని పలు గ్రామాల సర్పంచుల దంపతులతో కలిసి శనివారం శత చండీ యజ్ఞంలో పాల్గొన్నారు. ఈయజ్ఞంలో గిమ్మ ఎంపీటీసీ కోల భోజన్న, సర్పంచ్ నోముల సంతోష్‌రెడ్డి, నిరాల సర్పంచ్, గుడా ఎంపీటీసీ తోట రమా రమేశ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :



మండలంలోని పీచర గ్రామంలో ఇటీవల గ్రామ సర్పంచ్ బుర్రి భూమేష్ తల్లి అనారోగ్యంతో మర ణించారు. శనివారం రోజున మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ఇంచార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణరెడ్డి, నిర్మల్ ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు గౌతం రెడ్డి, నరేష్‌రెడినడ, దాబ లస్మన్న, బుర్రి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఉమ్మడి జిల్లా సామవేశాన్ని జయప్రదం చేయండి

నస్పూర్, ప్రభాతవార్త



నేడు నస్పూర్‌లో జరగనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, వీరభద్రయ్య, లింగం రవి కోరారు. శనివారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జాతీ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దార దత్తం చేస్తున్న బిజెపి ప్రభుత్వం నుండి ప్రభుత్వ రంగ కంపెనీలను, కార్మికులను కాపాడేందుకు దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సిపిఐ తలపెట్టిన బిజెపి హటావో, భారత్ బచావో కార్యక్రమంలో భాగంగా సిపిఐ పార్టీ నెల రోజుల పాటు ఇంటింటికి తిరిగి ప్రచారం, పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. 44కేంద్ర కార్మిక చట్టాలను 4 కోడులుగా మార్చి కార్మికుల కనీస స్వేచ్ఛని హరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని సైతం ప్రైవేటీకరణ చేయడం, అందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడం కుట్రలో భగమే అన్నారు. గిరిజనులకు పోడు భూములు, పేదవారికి డబుల్ బెడ్ రూమ్, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కార్మికులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ ముస్కే సమ్మయ్య, రాజేశ్వరరావు, కిరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కనకుంట్ల సన్నీ గౌడ్, నాయకులు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చాకటి దశరథ్

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని కౌట(బి) గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు అశోక్‌రెడ్డి తండ్రి ఇటీవల మరణించారు.



ఈవిషయం తెలుసుకున్న బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, మండల అధ్యక్షులు సుభాష్ సూర్య, ప్రధాన కార్యదర్శి లడేవార్ తుకారాం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మానాల శేఖర్, మండల దళిత మోర్చా అధ్యక్షులు సంతోష్, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ సోలంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన కోరండ్ల నర్సిములు మరణించారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఘనంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల 49వ వార్షికోత్సవం

కౌటాల, ప్రభాతవార్త :



మండలంలోని మొగడ్‌దగడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 49వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీఎంఓ ఉద్దవ్, ఏసీడీఓ కుమార్, హుస్సేన్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీఎంఓ ఉద్దవ్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉర్వత్ జిజాబాయి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, ప్రధానోపాధ్యాయులు నాందేవ్, వామన్, ఆశ్రమ పాఠవాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## అధికారులను సన్మానించిన బోథ్ సెర్ఫ్ ఉద్యోగులు

బోథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని సెర్ఫ్ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థలు పని చేస్తున్న ఉద్యోగులకు జీవో నెం.11 ద్వారా పే స్కేల్ అమలు చేసిన సందర్భంగా శనివారం బోథ్ మండల కేంద్రంలోని మండల మహిళ సమైక్య కార్యాలయంలో పీడీ డీఆర్‌డీఓ కిషణ్ ఏపీడీ రవీందర్ రాథోడ్, బోథ్ ఎంపీడీఓ బి. లక్ష్మణ్‌లను ఐకేపీ సీసీలు గంగాధర్, సంజీవ్, అశోక్, జ్యోతి, వర్మ మహిళ సీసీలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయి తినిపించారు. ఈసందర్భంగా డీఆర్‌డీఓ పీడీ కిషన్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల కష్టాలు కష్టపడ్డ ఫలితం ఈ రోజు మీకు స్కేల్ పే రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ జుగుదేరావు, సీసీలు విజయలక్ష్మి, పోసాని, సుభద్ర, లక్ష్మయ్య, గంగాధర్, మౌనిక, ఆపరేటర్ అశోక్, జ్యోతి వర్మ, ఆఫీస్ బాయ్ పోశెట్టి పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభ పోస్టర్లను విడుదల చేసిన సిపిఐ నాయకులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలోని నస్పూర్ న్యూ కమిటి హాల్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం విశ్రాంతి భవ నంలో మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. రమణా రెడ్డి, మేదరి దేవవరం మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోణం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్‌లు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఇందారం ఎక్స్ రోడ్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. అభిమానులు, కార్మికులు కర్షకులు, విద్యార్థులు మేధావులు, యువకులు, మహిళలు వేలాదిగా కదలి వచ్చి జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయగలరని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మహాసభులో పార్టీ అభివృద్ధి కార్మిక కర్షక సోదరుల భవిష్యత్తుపై చర్చలు జరుగుతాయని తెలిపారు. అంతే కాకుండా యువకులు వారికి ప్రభుత్వం తరుపున ఎలాంటి పథకాలు అందుతున్నాయో వాటిపై ప్రశ్నావళి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మేదరి దేవవరం, ఏఐటీయూసి మండల కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, గిరిజన నాయకులు కుర్ర అంజి, ఆకుల రామన్న, ఆటో యూనియన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లింగంపల్లి భానుచందర్, సత్తన్న, బైరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## నేల తల్లి గొంతుక పుస్తకావిష్కరణ మహోత్సవం

మంచిర్యాల, ప్రభాతవార్త



శనివారం సాయంత్రం స్థానిక ట్రినిటి పాఠశాల గౌతమినగర్ మంచిర్యాలలో పెద్ది భరత్ రచించిన(నేల తల్లి గొంతుక) వచన కవితా సంపుటి ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా శతావధాని, మంచిర్యాల డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మారేపల్లి వెంకట రమణ పట్వర్ధన్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథాగా నడిపెల్లి దివాకర్ రావు గౌరవ శాసన సభ్యులు మంచిర్యాల, విశిష్ట అతిథి కొరిడె విశ్వనాథ శర్మ, ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాల విశాంత్ర ప్రిన్సిపాల్ అదేవిధంగా మంచిర్యాల సాహిత్య సంస్థల అధ్యక్షులు అతిథులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. భూపతి సంతోష్ నేల తల్లి గొంతుక పై,సమగ్ర సమీక్ష నిర్వహించారు. తన సమీక్షలో ఓ దేశ భక్తుడి4గా, ఓ తెలుగు తల్లి బిడ్డగా, కవిగా తాను దర్శించిన ప్రకృతిని, జీవిత పాఠాలను వివిధ సందర్భాలలో ఎదుర్కొన్న సంఘటనలను తనదైనశైలిలో ఎంతో అద్భుతంగా సుమారు 40వచన కవితలతో చక్కగా తన తొలి సంపుటిని వెలువరించారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు తన కలంలో జాలు వారాలని ఈ సంపుటిలో ఎన్నో హాజరైన కవులను పండితులను అతిథులను సత్కరించారు.

## రెండు గ్రామ పంచాయతీలకు జిల్లా అవార్డులు

జన్నారం, ప్రభాతవార్త



రెండు గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులు లబించిన జాతీయ అవార్డు 2022లో భాగంగా జన్నారంలోని పోనకల్ లింగయ్య పల్లె గ్రామపంచాయతీలు జిల్లా రెండవ, మూడవ స్థానంలో నిలిచి అవార్డులు దక్కించుకున్నాయి. మౌలిక సౌకర్యాల కల్పనలో పోనకల్ గ్రామపంచాతీ జిల్లా స్థాయిలో రెండ స్థానం అదేవిధంగా మహిళాసాధికారతలో మూడవ స్థానంలో లింగయ్యపల్లె గ్రామపంచాయతీ నిలిచాయి. ఈ సందర్భంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ రెండు గ్రామాల సర్పంచులైన జక్కు భూమేష్, బోర్లకుంట లావణ్య రాజన్నలను అదేవిధంగా కార్యదర్శులైన రేగొండ రాహుల్, ప్రసాద్‌లను సత్కరించి ప్రంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమొంలో జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, ఎంపిడిఓ అరుణరాని, ఎంపిఓ రమేష్,ఏపిఎం రవీందర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించండి

### -రోడ్డు ఎక్కిన గ్రామస్తులు

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని మర్లపల్లి రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు శనివారం రోడ్డునెక్కారు. ఇటీవలే కురిసిన ఈదురుగాలులు, వడగళ్ల వర్షానికి రోడ్లపై గుంతలు ఏర్పడి గ్రామానికి వచ్చిపోయే వారు ఇబ్బందులు ఎదుర్కొటున్నారని, మూడు రోజుల కిందట పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలకు మర్లపాల్లి గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. అయిన ఇప్పటి వరకు పనులు ప్రారంభించట్లేదని, ఇప్పుడే ఇలా ఉంటే వచ్చేది వర్షాకాలం దాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్